కురవి : అంకురార్పణ పూజలు చేస్తున్న అర్చకులు

బ్రహ్మోత్సవాలు షురూ..

భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో అంకురార్పణ పూజలు

కురవి, ఫిబ్రవరి 25 : నేటి మహాశివరాత్రిని పురస్కరించుకుని కురవిలోని భద్ర కాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి అర్చకులు అంకు ర్పారణ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం ప్రధాన అర్చకుడు రెడ్యాల శ్రీనివాస్, రజిత దంపతుల ఇంటి నుంచి అర్చక కుటుంబాలు, ముత్తైదువలు తోడు రాగా మేళతాళాల నడుమ ఊరేగింపుగా స్వామివారికి, అమ్మవారికి పసుపుకుం కుమ, పట్టు వస్త్రాలను ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయ చైర్మన్ కొర్ను రవీంద ర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రావణం సత్యనారాయణ స్వాగతం పలికి స్వామి, అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కాగా, వీరభద్రస్వామి కల్యా ణానికి హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ బందోబస్తు సిబ్బందికి సూచిం చారు. కురవి మండల కేంద్రంలోని ఓం ఫంక్షన్‌హాల్‌లో డిస్ట్రిక్ట్ క్రైం రికార్డ్ బ్యూరో డీఎస్పీ జీ మోహన్‌తో కలిసి బందోబస్తుపై సిబ్బందితో మంగళవారం సమీక్ష సమా వేశం నిర్వహించారు. ముగ్గురు డీఎస్పీలు, 11మంది సీఐలు, 28 ఎస్సైలు, 200మంది సిబ్బంది పని చేస్తారన్నారు. అలాగే, విద్యుత్ ఏర్పాట్లను మహబూబా బాద్ విద్యుత్‌శాఖ డీఈఈ విజయ్ పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ పూజారులు దూసకంటి విజయ్, పెనుగొండ అనిల్, రమేశ్, విజయ్, అభిలాష్, పుణ్యమూర్తి, తేజ, షణ్ముఖశర్మ, శంకరయ్య, బాలకృష్ణ, శ్రీకాంత్, సీఐలు సర్వయ్య, రాజేశ్, రవి, దేవేందర్, కురవి, సీరోలు ఎస్సైలు గండ్రాతి సతీశ్, సీహెచ్ నగేశ్, ఏడీఈ రమేశ్‌బాబు, ఏఈ శారద పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

గార్ల/మరిపెడ/చిన్నగూడూరు, ఫిబ్రవరి 25 : మహాశివరాత్రి వేడుకలకు ఆల యాలు ముస్తాబయ్యాయి. గార్ల మండలంలోని పుల్లూరు శివాలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. మరిపెడలోని భ్రమ రాంబసమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానం, మండలంలోని అబ్బాయిపాలెంలో శ్రీఅగస్థేశ్వరస్వామి ఆలయాలు ముస్తాబయ్యాయి. చిన్నగూడూరు మండల వ్యాప్తం గా శివాలయాలు వేడుకలకు సిద్ధమయ్యాయి. బుధవారం తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరుగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం : కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25 : జిల్లాలో ఈ నెల 27న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రభుత్వ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 16పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 1,663 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో 1,112 పురుషులు, 551 మంది మహిళల ఓట్లు ఉన్నాయని తెలిపారు. సెంటర్లలో సైకర్యాలు కల్పించామన్నారు. నేడు పట్టణంలోని ఫాతిమా హైస్కూల్‌లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి, నోడల్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రాజ్, నరసింహస్వామి, మరియన్న, సుబ్బారావు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

ఉద్యోగులు సమయపాలన పాటించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖల కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారుల పని తీరు, రికార్డులను, ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. సమయపాలన పాటించని అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీఈవోను ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలను సందర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. అందుతున్న వైద్య సేవ లను రోగులను అడిగి తెలుకున్నారు. గర్భిణులు సాధారణ ప్రసవం అయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు వెంకట్, జగదీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

మరిపెడ/దంతాలపల్లి, ఫిబ్రవరి 25 : సీతారాంపురంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు హెచ్‌ఎం గుగులోత్ అర్జున్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులు గా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు మంగీలాల్ లింగాల మహేశ్‌గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్, కవిత, ఆదిలక్ష్మి, సారిక పాల్గొన్నారు. దంతాలపల్లి మండలంలోని దాట్ల జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం కృష్ణయ్య, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, స్వప్న, రమేశ్, సునీత, ప్రేమ్‌కుమార్, రామయ్య, సాయికుమార్, రోహిణి, యాకస్వామి, మాధవి, రిషిత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తునికాకు సేకరణ పై

నిర్లక్ష్యం వీడాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25 : తునికాకు సేకర ణపై ప్రభుత్వం వెంటనే నిర్లక్ష్యం వీడాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. మంగ ళవారం పట్టణంలోని పార్టీ కా ర్యాలయంలో నిర్వహించిన స మావేశంలో ఆయన మాట్లాడా రు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ, గిరిజన, ఇతర పేదలకు ప్రతి కు టుంబానికి రూ.25వేల ఆదా యం లభించే తునికాకు సేకర ణపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదన్నారు. ప్రతి సంవత్సరం డి సెంబర్ నెలలో టెండర్ ప్రక్రియ పూర్తి కావాలని, నేటి వరకు కూ డా ప్రక్రియను ప్రారంభించలేద న్నారు. అధికారులు ముందస్తు ప్లాన్ లేకుండా ఏజెన్సీ వాసు లను ఇబ్బంది పెట్టడం సరికాద న్నారు. వెంటనే తునికాకు సేక రణపై ప్రత్యేక దృష్టి సారించా లని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో కొత్తపల్లి రవి, వీరన్న, సత్యం, పైండ్ల యాకయ్య, పా పయ్య, పాపయ్య పాల్గొన్నారు.

కొమ్ములవంచలో వరి పొలాన్ని కాపాడేందుకు బోరు వేస్తున్న రైతు


నీళ్లు లేక నెర్రెలుబారిన వరి

సాగునీటి కోసం భగీరథ యత్నం

- **వారం విడిచి వారం ఎస్సారెస్పీ ప్రధాన కాలువకు నీరు**
- **ఎండి పోతున్న పొలాలు**
- **ఆందోళనలో రైతులు**

నర్సింహులపేట, ఫిబ్రవరి 25 : ఫిబ్ర వరిలోనే ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో నీళ్లు లేక పంట పొలాలు ఎండిపో తున్నాయి. పొట్టదశకు వచ్చిన పంటలు చేతికి వస్తాయో లేదనని ప్రశ్నార్థకంగా మారాయి. తమ పంటలను కాపాడుకు నేందుకు అడుగంటిన బావుల్లో అప్పు తెచ్చి మరీ పూడిక తీస్తున్నారు. అయినా గట్టెక్కుతామో లేదోనని రైతులు ఆందోళన చెందుతు న్నారు. ఎస్సా రెస్పీ ప్రధాన కాలు వకు వారం విడిచి వారం నీళ్లు వదలడంతో ఉపకాలువకు నీళ్లు రాక చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగు నీరు ఇచ్చి ఆదుకోవాలంటున్నారు.

పూడిక తీస్తే అరగంట నీళ్లు ఎల్లుతలేవు..

నాకున్న రెండెకరాల్లో యాసంగి వరి సాగు చేసిన. పొలం పొట్టదశకు వచ్చింది. బావిలో నీళ్లు అడుగంటాయి. దీంతో రూ.20వేలు పెట్టి బావిలో పూడిక తీయించినా. అయినా అరగంట కూడా నీళ్లు రావడం లేదు. మళ్లీ బోరు వేయించినా. ఇప్పుడు బోరు, మోటర్‌కు కలిపి రూ.లక్ష అవుతున్నది. యాసంగి పంట పెట్టుబడికి రూ.50వేలు దాటినయి. పంట పండితే సగం పైసలు కూడా వస్తాయే రావో.

- బొల్లు సోమయ్య, కొమ్ములవంచ

నీళ్లు రాక గోస పడుతున్నాం..

మా తండాలో ఉన్న అమీర్యాతండా కుంట ఎండిపోయింది. దీంతో బావిలో నీళ్లు తక్కువైనయ్. పూడిక తీస్తున్నా. వారానికి ఒక సారి పెద్ద కాలువకు నీళ్లు వస్తున్నాయి. కాని చిన్న కాలువలో ఉన్న చెత్తాచెదారం తీసినా కానీ నీళ్లు రావడం లేదు. నేను ఎకరం వరి ఏసినా. అందులో అర ఎకరం నెర్రెలు బారింది. నీళ్లు రాకుంటే మొత్తం పొలం ఎండిపోతది.

- బానోత్ శక్రు, అమీర్యాతండా

తొర్రూరు డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఆర్టీసీ జేఏసీ కార్మికులు

కాంగ్రెస్ తీరును నిరసిస్తూ ఆర్టీసీ కార్మికుల ధర్నా

తొర్రూరు, ఫిబ్రవరి 25 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన మాటలను తుంగలో తొక్కిందని నిరసిస్తూ తొర్రూరు ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయ కుండా కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. అలాగే, ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులను రద్దు చేసి, ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలన్నారు. జేఏసీ నాయకులు జే యాదగిరి, చారి, బాబు, సరియా, కేవీ రమణ, బీఆర్ చందర్, రమేశ్, సీహెచ్ వనజ, పెద్ద సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి : అదనపు కలెక్టర్

గార్ల, ఫిబ్రవరి 25 : విద్యాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. మంగళవారం బంజారా సేవ సమితి పాఠశాలను ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. పాఠ శాల విద్యార్థులు, యాజమాన్యం గ్రౌండ్ కోసం దరఖాస్తు చేసుకోగా పరిశీ లించారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి, బీఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు జోగిరాంనాయక్, ఎంపీడీవో మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి కిషన్ పాల్గొన్నారు.

సోమనాథుడి ఆలయానికి ప్రత్యేక బస్సులు..

తొర్రూరు, ఫిబ్రవరి 25 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తొర్రూరు డిపో నుంచి పాలకుర్తి సోమనాథుడి ఆలయానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. బుధవారం నుంచి బస్సులు సుమారుగా 33ట్రిప్పులు నడిపేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలి పారు. పెద్దలకు రూ.80, చిన్నవారికి రూ.40 చొప్పున టికెట్ ధరలు నిర్ణ యించినట్లు తెలిపారు.

ఘర్షణ కేసులో నలుగురికి జైలు శిక్ష

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25 : ఓ ఘర్షణ కేసులో నలుగురికి జైలు శిక్ష విధిస్తూ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తిరుపతి మంగళవారం తీర్పు ఇచ్చారు. కోర్ట్ కానిస్టేబుల్ సురేశ్ తెలిపిన వివరాల ప్రకా రం.. మండలంలోని జమాండ్లపల్లి గ్రామంలో 2019 సంవత్సరంలో అశోక్ అనే వ్యక్తి దగ్గరకు అదే గ్రామానికి చెందిన కుంచారపు శ్రీను కూలీ పనికి వెళ్లాడు. పనికి పోయినా డబ్బులు ఇవ్వకపోవటంతో పని బంద్ చేశాడు. అదే గ్రామంలో తనతో పాటు పని చేసే మహేశ్, సంతోష్, రవి, అజయ్ పనికి వెళ్తుండగా వారిని వెళ్లొద్దని కోరాడు. దీంతో ఇరువురికి ఘర్షణ ఏర్పడింది. కుంచారపు శ్రీను, అతని బావమరిదిని మహేశ్, సంతోష్, రవి, అజయ్‌లు కలిసి కర్రలతో దాడి చేశారు. కుంచారపు శ్రీను ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై రమేశ్‌బాబు కేసు నమోదు చేసి చార్జిషీట్ చేసి కోర్ట్‌కు పంపించారు. కేసు మంగళవారం ట్రైయల్‌కు రావటంతో అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తిరుపతి అన్ని సాక్ష్యాలను పరిశీలించి నేరస్తులైన మహేశ్‌కు ఒక సంవత్సరం జైల్ శిక్ష, రెండు వేల జరిమానా, అదేవిధంగా సంతోష్, రవి, అజయ్‌లకు ఆరు నెలలు జైలు శిక్ష ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కేసు శిక్ష పడే విధంగా మానిటరింగ్ చేసిన ఎస్సై దీపికారెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ సురేశ్‌ను సీఐ సర్వయ్య అభినందించారు.

విద్యతోనే సమస్యలు పరిష్కారం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25 : విద్య అనే ఆయుధం ద్వారా సమాజంలో మనకు ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలి కల జూనియర్ కళాశాల వార్షికోత్సవం ప్రిన్సిపాల్ సదానందం అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా డీఐఈవో మదార్ హాజరై మాట్లాడారు. కార్య క్రమంలో వీరారెడ్డి, వెంకటేష్వర్లు, యాదగిరి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మెగా బ్లడ్ క్యాంప్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25 : శ్రీ రెడిన్ కలర్ ల్యాబ్, ఫోటో వీడియో గ్రాఫర్లు, ఫిట్‌నెస్ వరల్డ్ జిమ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని నెహ్రూసెంటర్ రెడిన్ కలర్ ల్యాబ్‌లో మెగా బ్లడ్ క్యాంపు నిర్వహించారు. పట్టణవాసులు స్వచ్ఛందంగా వచ్చి బ్లడ్ డొనేట్ చేశారు. మొత్తం 91మంది నుంచి జిల్లా బ్లడ్ తీసి భద్రపరిచారు. కార్యక్రమంలో రెడిన్ కలర్ ల్యాబ్ డైరెక్టర్ లక్ష్మణ్, తోట సుభాష్, బంటి, వరుణ్, శ్రీను, కిషోర్, రవి, చిరంజీవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరంలో పాల్గొన్న పట్టణవాసులు, వైద్యులు, నిర్వాహకులు

గర్భిణుల వివరాలు నమోదు చేయాలి

మెటర్నల్ అండ్ చైల్డ్‌హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం

నెల్లికుదురులో మాట్లాడుతున్న డాక్టర్ సారంగం

నెల్లికుదురు, ఫిబ్రవరి 25 : గర్భిణుల వివరాలను 12వారాల్లో స్థానిక పీహెచ్‌సీల్లో నమోదు చేయాలని మెటర్నల్‌అండ్‌చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశలించారు. మండల వ్యాప్తంగా ఏ సబ్ సెంటర్ పరిధిలో ఎంత మంది గర్భిణులు ఉన్నారు..? వారి వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు అందించాల్సిన వైద్య సేవలపై సిబ్బందికి పలు సూచనలు, సల హాలు అందించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ నేరం..

తొర్రూరు, ఫిబ్రవరి 25 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తొర్రూరు ఇమేజింగ్ స్కానింగ్ సెంటర్, అమ్మ మల్టీస్పెషాలిటీ తొర్రూరు స్కానింగ్ సెంటర్లను మంగళవారం మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు 12వారాల్లోపు తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. స్కానింగ్ సెంటర్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. పరీక్షలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో ఆరోగ్య విద్య బోధకులు కేవీ రాజు, ఎల్‌డీ కంప్యూటర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 25 : ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్‌ఎస్ నాయకుల కుటుంబాలను మంగళవారం మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న తల్లి గండు సత్తెమ్మ, తాలు తండా జీపీ మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ నరేందర్ తండ్రి గుగులోత్ తావుర్యానాయక్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. శంకర్‌నాయక్ మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబాలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. శంకర్‌నాయక్ వెంట ఇనుగుర్తి బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, మాజీ సర్పంచ్‌లు దార్ల రామ్మూర్తి, రామన్ననాయక్, ఉప సర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం దొంగలించడానికి యత్నం

కేసముద్రం , ఫిబ్రవరి 25 : మండలంలోని కల్వల గ్రామంలో ఓ వ్యక్తికి సంబంధించిన ద్విచక్ర వాహనాన్ని దొంగలించడానికి యత్నించినట్లు ఎస్సై మురళీధర్‌రాజ్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కల్వల గ్రామంలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన ఆరెందుల పరమేశ్వరాచారికి చెందిన టీవీఎస్‌ఎక్స్‌ఎల్‌ను తన ఇంటి ముందు పెట్టగా గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లి నెల్లికుదురు మండలం ఆలేరు రోడ్డు వైపున ఉన్న ఎస్సారెస్పీ కాలువ వద్ద పడేశారు. స్థానిక రైతులు విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. ద్విచక్ర వాహనంపై ఉన్న నంబర్ ఆధారంగా పరమేశ్వరాచారికి చెందిన వాహనంగా గుర్తించి అతనికి అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా తాగిన మైకంలో ద్విచక్ర వాహనాన్ని తీసుకెళ్లి కాలువ సమీపంలో వదిలి వెళ్లారా..?, లేదా ప్రమాదవశాత్తు జారి కాలువలో పడ్డారా..? అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తిత్వ వికాసంతోనే సమాజ అభివృద్ధి

కురవి, ఫిబ్రవరి 25 : వ్యక్తిత్వ వికాసంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని కురవి ఎంఈవో వాంకుడోత్ బాలాజీ అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొద్దుగులగూడెం పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు మంగళవారం ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో సైకాలజిస్ట్ వరుణ్ అయ్యప్ప విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సృష్టిలో అందరికంటే గొప్ప అమ్మ అని, అమ్మ మాటను అర్థం చేసుకున్న ప్రతి విద్యార్థి ఎదుగుతాడన్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పదో తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఫౌండేషన్ చైర్మన్ జానీ, హెచ్‌ఎం సత్యనారాయణచారి, ఉపాధ్యాయులు తోట శ్రీరాములు, ఇందిరా, దీపిక, రజిత, భాగ్యలక్ష్మి, యాదగిరి, ప్రసాద్, సలీం, విష్ణు, రమేశ్, బలాస్టి రమేశ్, వెంకన్న, వీరన్న, సునీల్, వీరన్న, అనితారాణి పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

సాధ్వీమణి దంపతులను సన్మానిసున్తున్న ఉపాధ్యాయులు

బయ్యారం, ఫిబ్రవరి 25 : విధులపై అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని ఎంఈవో దేవేంద్రాచారి అన్నారు. మండలంలోని గంధంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు సాధ్వీమణి ఉద్యోగ విరమణ సభ మంగళవారం పాఠశాలలో నిర్వహించారు. ఎంఈవో హాజరై మాట్లాడుతూ 34ఏళ్లపాటు ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యారాలిగా, జ్యోతిరావుపూలే వంటి అవార్డులను అందుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, రవీందర్, రిటైర్డ్ హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

- **బిల్లు ఇవ్వమంటే రూ.70వేల కమిషన్ అడిగాడు..**
- **రూ.1.56 లక్షలు దుర్వినియోగం చేశాడు..**
- **విలేకరుల సమావేశంలో బాధితుడు మాన్‌సింగ్**

మంజూరైన పెండింగ్ బిల్లు చూపుతున్న బాధితుడు మాన్‌సింగ్

నెల్లికుదురు, ఫిబ్రవరి 25 : రూ. 2.41 లక్షల బిల్లుకు సంబంధించి చెక్కు రాయడానికి రూ.70వేల కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వస్రాంతండా పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ గుగులోత్ జయమ్మ భర్త గుగులోత్ మాన్‌సింగ్ ఉన్నత అధికారులను కోరారు. ఈ మేరకు స్థానిక విశ్రాంతి భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాన్‌సింగ్ మాట్లాడారు. తన భార్య వస్రాంతండా గ్రామ సర్పంచ్‌గా పని చేసిందని, ఆమె అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. తన భార్య సర్పంచ్‌గా ఉన్నప్పుడు గ్రామంలో రూ.14లతో శ్మశాన వాటిక నిర్మించిందని, ఇందుకుగాను రూ.11.60లక్షల బిల్లు తీసుకోగా, రూ.2.40లక్షలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సంబంధిత పెండింగ్ బిల్లు రూ.2.40లక్షలకు పంచాయతీ రాజ్ డిపార్టుమెంట్ ఎఫ్‌టీవో జనరేట్ చేసిన కాపీని పంచాయతీ కార్యదర్శికి ఇచ్చి చెక్కు రాయమని కోరగా రూ.70వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడని ఆరోపించారు.

విషయాన్ని ఎంపీవోకు ఫిర్యాదు చేయగా కార్యదర్శిని ఎంపీడీవో కార్యాలయానికి పిలిపించి చెక్ రాసివ్వమని ఆదేశించినా పట్టించుకోక పోవడంతో కలెక్టర్, డీపీవోలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా కార్యదర్శి గతంలో ఒకసారి రూ.లక్ష, మరోసారి రూ. 36వేలు, రూ.20వేలు మొత్తం రూ.1.56లక్షలు నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయడమే కాకుండా, వచ్చిన పెండింగ్ బిల్లుకు చెక్ రాసివ్వడానికి రూ.70వేల కమిషన్ అడిగిన పంచాయతీ కార్యదర్శిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మాన్‌సింగ్ ఉన్నతాధికారులను కోరారు. సంబంధిత ఆరోపణపై పంచాయతీ కార్యదర్శిని ఫోన్‌లో సంప్రదించడానికి ప్రయత్నించగా స్పందించలేదు.

భగీరథ పైపు లైన్ లీకేజీకి మరమ్మతులు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

బయ్యారం, ఫిబ్రవరి 25 : బీమ్లాతండాలో మిషన్ భగీరథ పైపు లైన్ల లీకేజీకి మంగళవారం పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేశారు. గ్రామంలో బీఎస్‌ఎన్‌ఎల్ కేబుల్ కోసం జేసీబీతో గుంతలు తీసే సమయంలో భగీరథ పైపు లైన్లు విరిగి నీరు వృథాగా పోయి నీటి ఇబ్బంది తలెత్తడంతో భగీరథ నీరు వృథా శీర్షికను నమస్తే తెలంగాణ ప్రచురించింది. దీంతో స్పందించిన జీపీ సెక్రటరీ వేణు పైపు లైన్ల మరమ్మతు చేపట్టి నీటి వృథాకు చెక్ పెట్టారు.

రాజరాజేశ్వరుడికి ఇత్తడి తొడుగు

నర్సింహులపేట, ఫిబ్రవరి 25 : మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర నవగ్రహ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివ రాత్రి పండుగను పురస్కరించుకుని శివలింగానికి మంగళవారం దాతలు ఇత్తడి తొగుడు అందించారు. గోగు అభినవ్ రెడ్డి, కుంభం దామోదర్‌రెడ్డి, బొల్లం మోహన్‌రావు, ఓలం యాదగిరి, సితిరాల మోహన్, బి రమేశ్‌బాబురావు, వేముల నరసింహారెడ్డి, ప్రధాన అర్చకులు దేవేంద్రశర్మ స్వామి వారికి రూ.58వేల విలువైన ఇత్తడి తొగుడు బహూకరించారు. దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అర్చకుల వేద మంత్రోత్సవాల మధ్య ప్రారంభించారు.

ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

నర్సింహులపేట, ఫిబ్రవరి 25 : ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని కౌసల్యాదేవిపల్లి ఆకేరువాగు వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని కౌసల్యాదేవిపల్లి, రామన్నగూడెం, జయపురం, కొమ్ములవంచ బొజ్జన్నపేట గ్రామాల శివారులోని ఆకేరువాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఆర్ఐ అఖిల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

డోర్నకల్/బయ్యారం, ఫిబ్రవరి 25 : ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను డోర్నకల్ పోలీసులు మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై గడ్డం ఉమ తెలిపారు. ముల్కలపల్లి గ్రామానికి చెందిన బండ్ల సురమ్మ ట్రాక్టర్‌లో అక్రమంగా ఆకేరు వాగు నుంచి ఇసుక తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే, బయ్యారం మండలంలోని సుద్దరేవు సమీపంలోని మసివాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

కొత్తగూడ, ఫిబ్రవరి 25 : పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు.. మండలంలోని పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన చిన్ని మురళీకృష్ణ (28) కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. మురళీకి కృష్ణకు 11నెలల క్రితమే వివాహమైంది భార్యాభర్తలు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వలసవెళ్లి జీవిస్తున్నారు. ఇరువురి మధ్య మనస్పర్థలు రావడంతో తిరిగి గ్రామానికి చేరుకున్నారు.

బైండోవర్ ఉల్లంఘన..రూ.50వేల జరిమానా

కొత్తగూడ, ఫిబ్రవరి 23 : బైండోవర్ ఉల్లంఘనపై రూ.50వేలు జరిమానా విధించినట్లు తహసీల్దార్ ఏ రమాదేవి తెలిపారు. మండలంలోని పొగుళ్లపల్లికి చెందిన బైరబోయిన రాములు గతంలో గుడుంబా అమ్ముతూ పట్టుబడడంతో బైండోవర్ చేశారు. అయితే ఆ బైండోవర్‌ను ఉల్లంఘించడంతో మంగళవారం రూ.50వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వ ఖాజానకు చలాన్ ద్వారా జమ చేసినట్లు గూడూరు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలహాసన్, ఎస్సై రాజేశ్వరీ, హెడ్‌కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, నందకిశోర్, సాయిరామ్, జాటోత్ కిశోర్ పాల్గొన్నారు.

ఇద్దరు బైక్ దొంగల అరెస్టు

మరిపెడ, ఫిబ్రవరి 25 : మున్సిపల్ కేంద్రంలోని కార్గిల్ సెంటర్ వద్ద పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. మండలంలోని యల్లంపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేశ్, చందా సాయిబాబులు పార్కు చేసిన రెండు స్ప్లెండర్ ప్లస్ బైక్‌లను అపహరించినట్లు విచారణలో నిర్ధారణ అయినట్లు తెలిపారు. బైక్‌లను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసునమోదు చేసి తొర్రూరు కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించినట్లు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

డోర్నకల్, ఫిబ్రవరి 25 : డివిజన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై అశోక్ తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా డోర్నకల్ మండలంలోని ములకలపల్లి గ్రామం వద్ద వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. బొడ్రాయి తండాకు చెందిన తేజావత్ వెంకన్న, సేవ్రీలు ఖమ్మం నుంచి అక్రమంగా గుడుంబా తయారు చేయడానికి పంచదారను రవాణా చేస్తుండగా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఒక ఆటోను, 50కేజీల పంచదారను సీజ్ చేశామని ఎస్సై తెలిపారు.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

కురవి, ఫిబ్రవరి 25 : ఆటో బోల్తా పడి డ్రైవర్‌కు గాయాలైన ఘటన మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ సమీపంలో 365జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన రవి తన ఆటోలో కురవి మీదుగా అయ్యగారిపల్లికి వెళ్తున్నాడు. ఎదురుగా వస్తున్న ఎద్దును తప్పించబోయి ఆటోబోల్తా పడింది. దీంతో రవికి గా యాలయ్యాయి.

రూ.9.23లక్షలతో బ్రేకర్ ఏర్పాటు

మరిపెడ, ఫిబ్రవరి 25 : విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ జె నరేశ్ తెలిపారు. మండలంలోని ఎల్లంపేట విద్యు త్ సబ్‌స్టేషన్ వీరారం గ్రామానికి రూ.9.23లక్షలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్రేకర్‌ను ఎస్ఈ నరేశ్ మంగళవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కన్‌స్ట్రక్షన్ డీఈ సునీతదేవి, తొర్రూర్ డీఈ మధుసూదన్, మరిపెడ ఇన్‌చార్జి ఏడీఈ, ఎల్లంపేట ఏఈ బీ అజయ్, ప్రొడక్షన్ ఏడీఈ లోకనాథ్‌రెడ్డి, డీఈ విద్యాసాగర్, చిన్నగూడూ రు ఏఈ నవ్య, ఎల్లంపేట సబ్ ఇంజినీర్ రుబీనా, లైన్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా

కొత్తగూడ, ఫిబ్రవరి 25: యాసంగి సాగులో రైతులకు నాణ్యమైన కోతలు లేని విద్యుత్‌ను అందించాలని కొత్తగూడ బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు. కొత్తగూడ మండలంలోని ఎంచగూడెం గ్రామంలోని సబ్ స్టేషన్ ఎదుట బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు నాణ్యమైన తాగునీరు, పంట పొలాలకు 24గంటల విద్యుత్ అందించిన ఘనత ఒక కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత వారం రోజులుగా రైతులకు సరిపడా విద్యుత్ అందించడం లేదని, ఎంచగూడెం గ్రామానికి చెందిన రైతులు నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరుతూ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారన్నారు. తక్షణమే రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు.


ఎంచగూడెం గ్రామ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు